విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 18, జనవరి 2023

ప్రతిపక్షాలకు సైతం సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : సిఎం జగన్ ప్రభుత్వంలో ప్రతి పక్షాలకు

సైతం ఎలాంటి వివక్ష చూప కుండా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎంపీపి బుగ్గన నాగ భూషణం రెడ్డి, నగర పంచా యితీ చైర్మన్ సి. హెచ్. చలం రెడ్డి మంగళవారం పత్రికా విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి అమ్మఒడి, రైతు భరోసా,వైఎస్సార్ బీమా,చేయూత, ఆసరా, పింఛన్లు వంటి ఎన్నో వినూత్న పథకాలతో కొత్త ఒరవడిని నాంది పలుకుతూ ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను పండుగలా చేస్తుంటే, డోన్ టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి ధర్మారం సుబ్బా రెడ్డి ఎవరో ఒక కార్యకర్త తమకు సంక్షేమ పథకాలు అందలేదని చెబితే,వాటిని సాకుగా తీసుకొని,ఎలాంటి సమాచారం లేకుండా, తమ కార్యక ర్తలకు సంక్షేమ పథకాలు అందలేదని ప్రకటనలు ఇవ్వడం సిగ్గుచేటని,అదే కార్యకర్త కుటుంబానికి దాదాపుగా లాక్షా అరవై వేల రూపాయలు వివిధ పథకాల ద్వారా అందాయని, టీడీపీ ఇంచార్జి సమాచారం తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని, ఎలాంటి ముందు చూపు లేకుండా అర్ధరహితంగా మాట్లాడం ఆయన వదిలేస్తున్నామని అన్నారు. ఈ పత్రికా విలేకర్ల సమావేశంలో మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామ చంద్రుడు, గోరుమాను కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,మురళి కృష్ణ, ఎద్దులన్న,నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కిరణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర వైసీపీ పాలన తుగ్లక్ పరిపాలనల్లా తయారయింది

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్రంలో వైసిపి జగన్మోహన్ రెడ్డి పరిపాలన తుగ్లక్ పరిపాలనల తయారైందని టిడిపి నంద్యాల జిల్లా పార్ల మెంటు ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడు తూ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యో గాలు కల్పిస్తానని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పడం జరిగిందని అయితే అధికారంలోకి

వచ్చిన తర్వాత నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులను కూడా ఇబ్బందికి గురి చేస్తున్నారనీ, రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టర్లకు చేసిన పనులకు బిల్లులు సకాలంలో యువ నందున కాంట్రాక్టర్లు అప్పుల పాలై చాలా ఇబ్బంది పడడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజానీకం ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు 2024సంవత్సరం ఎప్పుడు వస్తుందని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. అదేవిధంగా అలగనూరు రిజర్వాయర్ రిపేర్ పనులు ఇప్పటికి నోచుకోకపోవడంతో రైతాంగానికి చాలా ఇబ్బంది జరగడం జరుగుతుందన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు ప్రతి సంవత్సరం కార్పొరేషన్ లో రుణాలు ఇచ్చేవారని ఈ వైసీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్లను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో ప్రతి పండుగకు చంద్రన్న కానుకలు ఇచ్చేవారని ఈ ప్రభుత్వంలో కనీసం ప్రజా పంపిణీ వ్యవస్థ సరిగ్గా లేదన్నారు. నవరత్నాల పేరు చెప్పి రాష్ట్రంలో ఉన్న ప్రజానీకానికి, విద్యార్థులకు విద్యాసంస్థలకు డబ్బు పంపకపోవడంతో విద్యాసంస్థలు విద్యార్థులను బయటకు గెంటేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల ప్రజానీకానికి నష్టం వాటిల్లేల ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాబట్టి రాష్ట్రం దెబ్బతినకుండా పరిపాలన బాగుండాలంటే బాగా విజన్ ఉన్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్ర ప్రజానీకం సంసిద్ధం కావాలనారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుండం రమణారెడ్డి, నియోజకవర్గ టిడిపి నాయకులు బండి జయరాజ్, మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ముత్తు, టిడిపి మైనార్టీ రాష్ట్ర సెల్ అధ్యక్షులు షకీల్ అహ్మద్, టిడిపి నాయకులు జై సూర్య, కాకరవాడ వెంకటస్వామి, తెలుగు యువత నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి, గిరీష్ రెడ్డి, మహేష్ నాయుడు పాల్గొన్నారు.

గిరిజన హక్కులు కాల రాస్తే సహించం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లాలో రెండో రోజు కొనసాగుతున్న ఎస్టి కమిషన్ పర్యటన కొత్తపల్లి మండలం ఎమ్మార్వో ఎండిఓ ఇతర శాఖ అధికారులు ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్‌కి పుష్ప గుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు. కొత్త పల్లి చెంచుగూడెం సందర్శించి అక్కడ వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ త్రాగడానికి సమయం

లో నీళ్లు రావడంలేదని, వీధుల్లో వీధిలైట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, స్తంభాలకు కరెంటు పోలేక అవస్థలు పడుతున్నామని కమిషన్ ముందు చెంచులు వాపోయారు. సిసి రోడ్లు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద చెంచు గిరిజనులకు ఉపాధి కల్పించాలని, ల్యాండ్ పర్చేస్ స్కీం కింద పొలాలు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. వివిధ మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని కమిషన్కు వివరించారు.కొత్తపల్లి చెంచుగూడాల్లో ఏదైతే సమస్యలు ఉన్నాయో వాటిని వెంటనే సత్వరమే పరిష్కరించి కమిషన్కు రిపోర్ట్ పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజనులు సాగు చేస్తున్న భూములను సర్వే చేసి ఆర్ ఓఎఫ్ ఆర్ ల్యాండ్ కింద భూ హక్కుపట్ట ప్రకారం ప్రతి ఒక్క గిరిజనుడికి పంపిణీ కార్యక్రమాన్ని త్వరలో చేయాలని ఐటిడిఏ అధికారులకు ఆదేశించారు. కమిషన్ వెంట గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, గౌరవాధ్యక్షుడు శంకర్ నాయక్, కరివేనా రవీంద్ర నాయక్, శివ నాయక్, సర్పంచ్ శివనాయక్, భీమన్న, ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బాలునాయక్, కొత్తపల్లి ఎమ్మార్వో చంద్రనాయక్, ఎండిఓ, ఈఓఆర్డి, వెలుగోడు వైస్ ఎంపీపీ కోడావత్ శంకర్ నాయక్, గ్రామ సెక్రెటరీ, ఎస్సై సచివాలయ సిబ్బంది ఐటిడిఏ అధికారులు, నాగేష్ నాయక్, జిపిఎస్ ఉపాధ్యక్షుడు మల్లేష్ నాయక్, శ్రీశైలం ఇన్చార్జి రాము నాయక్, ఆత్మకూర్ ఇంచార్జి మల్లికార్జుననాయక్, మల్లు నాయక్,ఇతర జిపిఎస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం రైతు అభ్యుదయానికి కృషి

విశాలాంధ్ర - రుద్రవరం : విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో వెలువడుతున్న

ప్రతి అక్షరం రైతు అభ్యుదయానికి అలాగే కర్షక కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ వారి సమస్యలను విశాలాంధ్ర పత్రికలో ప్రభుత్వానికి తెలియజేసేలా ప్రచురిస్తూ ఉండడం ఎంతో అభినందించదగ్గ విషయమని మండల తహాశీల్దారు వెంకట శివ అన్నారు. మంగళవారం 2023 సంవత్సరానికి చెందిన విశాలాంధ్ర క్యాలెండర్ ను ఆయన తహాశీల్దార్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగేంద్రుడు, సీనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, విఆర్వోలు ఓబులేసు, ఓబయ్య, పుల్లయ్య రెవెన్యూ సిబ్బంది, విశాలాంధ్ర విలేకరి జాన్, పలువురు సీనియర్ పాత్రికేయులు నాగయ్య, గురు శంకర్, మోహన్, ఇమామ్ సా తదితరులు పాల్గొన్నారు.

18,19 తేదీల్లో శాప్ ఫుట్బాల్ లీగ్ పోటీలు

విశాలాంధ్ర - నంద్యాల : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు శాప్ ఫుట్బాల్ లీగ్ ఫేజ్ 2 రాష్ట్ర స్థాయి పోటీలు జనవరి 18, 19 తేదిల్లో జిల్లా క్రీడా ప్రాధికారసంస్థ, నంద్యాల జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడును.స్థానిక ఎస్పిజి క్రీడా మైదానంలో నిర్వహించ బడునని, రాష్ట్రంలోని దాదాపుగా 15 నుండి 20 జిల్లాల జట్లు తలపడను న్నట్లు డిఎస్ఏ సీఈవో పివి రమణ, నంద్యాల డి.ఎస్.ఏ చీఫ్ కోచ్ ఎంఎస్ వి.రాజు తెలిపారు. ఈపోటీలు ఓపెన్ క్యాటగిరి పురుషుల జట్లు పాల్గొంటాయన్నారు.

గ్రంధాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - నంద్యాల : కర్నూలు జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు మద్దూరి సుభాష్ చంద్రబోస్ నంద్యాల శాఖా గ్రంధాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు. శాఖ గ్రంధాలయ రికార్డులను, పుస్తకాల అమరికను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ నిధులకు రావలసిన సెస్ బకాయిల వివరాలు తెలుసుకున్నారు.ఈ సెస్సు బకాయలను చెల్లించే విధంగా మున్సిపల్ అధికారులను సంప్రదించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రంథాలయ పాఠకులు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించివారికి కావాల్సిన మెటీరియల్‌ను త్వరలో అందజేస్తామన్నారు.

ఎస్టీ కమిషన్ సభ్యుడికి స్వాగతం

విశాలాంధ్ర-వెలుగోడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ గిరిజనుల సమస్యలను తీరుస్తూ అందరి మన్ననలు పొందు తున్నారని వెలుగోడు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్ నాయక్ అన్నారు. నంద్యాల జిల్లా పర్యటనలో

భాగంగా చెంచుగూడెం పర్యటనలకు వెళుతున్న ఎస్టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్‌కు వెలుగోడు పొట్టి శ్రీరాములు సెంటర్‌లో గిరిజన ప్రజా సమాఖ్య నాయకులు సాధారణ స్వాగతం పలికారు. అతని వెంట వచ్చిన రాజు నాయక్, రవినాయక్, బాలునాయక్, మల్లేష్‌నాయక్‌లను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో నాగేష్ నాయక్, సురేష్ నాయక్, గిరిజన ప్రజా సమైక్య శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జ్ రాము నాయక్, వైఎస్ఆర్సీపీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, వైఎస్సార్సీపీ వెలుగోడు టౌన్ ప్రధాన కార్యదర్శి నీలా నాయక్, అశోక్ నాయక్, టీచర్ నాగ స్వామి నాయక్, బాలు నాయక్, రాము నాయక్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 11వ తేదీన

జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి ఎం. శైలజ అన్నారు. ఫిబ్రవరి 11 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మంగళవారం న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ అయ్యే కేసులలో కక్షిదారులు తమ కేసులు పరిష్కరించుకోవాలని, ఇందుకు న్యాయవాదులు రానున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. న్యాయవాదుల భాగస్వామ్యం ద్వారా కక్షిదారులకు అవగాహన కల్పించి తమ వంతు కృషి చేయాలని వారిని కోరారు. రాజీ అయ్యే సివిల్ మరియు క్రిమినల్ తగాదాలకు సంబంధించిన కేసులలో రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ లో తమ కేసులను పరిష్కరించుకోగలరని ప్రజలందరు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. రాజీ మార్గమే రాజమార్గమని వారు తెలిపారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మురళీధర్ గౌడ్, ఏపిపి సోమశేఖర్ రెడ్డి, ఏజీపీ షఫ్రక్, న్యాయవాదులు నేరెళ్ల మురళి మోహన్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములు క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సహకారంతో ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గత ఎనిమిది రోజులుగా నిర్వహించిన బుడ్డా వెంగళ రెడ్డి మెమోరియల్ ట్రోఫీ, శ్రీశైలం నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ పోటీల్లో మొత్తం 24 టీములు పాల్గొనగా ఆత్మకూరు పట్టణానికి చెందిన మహమ్మద్ లేవెన్ టీమ్ గెలుపొందగా రన్నర్స్ గా ఆత్మకూరుకు చెందిన లిటిల్ లెజెండ్స్ టీమ్ గెలుపొందాయి. వీరికి బహుమతుల ప్రదాత, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మొదటి బహుమతి రూ.50 వేలు ట్రోఫీ, రెండవ బహుమతి రూ.25 వేలు ం ట్రోఫీ అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరిష్ లిటిల్ లెజెండ్స్ టీమ్ కు చెందిన ఎ. జాహిద్ కు ట్రోఫీ అందజేశారు.

రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర - చాగలమర్రి : జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని నంద్యాల జిల్లా ఎస్పి రఘువీర్ రెడ్డి తెలియజేశారు. చాగలమర్రి పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2021 సంవత్సరం తో పోలిస్తే గత ఏడాది క్రైం రేటు చాలా వరకు తగ్గిందన్నారు.రహదారి ప్రమాదాల నివారణ చర్యలతో ఏడాది పాటు పరిశీలిస్తే 14 శాతం తగ్గాయన్నారు.జాతీయ రహదారులపై అధిక శాతం ప్రమాదాలు మధ్యాహ్నం 3నుంచి 9గంటల లోపే అధికంగా జరుగుతున్నాయన్నారు. ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే ప్రజలు హెల్మెట్ తప్పని సరిగా ధరించడం అలవాటు చేసుకోవాలన్నారు.జాతీయ రహదారులపై తరచుగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్ గా గుర్తించి ప్రజల అవగాహనకై ప్రమాదాల పై అవగాహన కల్గించే సూచికలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు.జిల్లాలో 7 ఫ్యాక్షన్ గ్రామాలు ఉండగా ఆయా గ్రామాల్లో పోలీస్

పికెటింగ్‌తో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.గ్రామాల్లో చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు.కార్యక్రమంలో ఆళ్లగడ్డ డిఎస్పి సుధాకర్ రెడ్డి,ఎస్ఐ సత్యనారాయణలు పాల్గొన్నారు.

28న చలో సిద్దేశ్వరం సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పాణ్యం : ఈనెల 28న చలో సిద్దేశ్వరం బ్యారేజీ సభను జయప్రదం

చేయాలని రాయలసీమ జిల్లాల స్టీరింగ్ కమిటీ సభ్యులు సిమెంట్ శీను అన్నారు. మండల కేంద్రంలో రాయలసీమ జిల్లాల కన్వీనర్ స్టీరింగ్ కమిటీ సభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి స్టీరింగ్ కమిటీ సభ్యులు సిమెంట్ శీను,తిరుపాలు ఆధ్వర్యంలో గోడ పత్రికను మంగళవారం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీగల వంతెనకు బదులు బ్రిడ్జి తోపాటు బ్యారేజీ ఏర్పాటు చేస్తే సీమ రైతులకు ప్రజలకు తాగు నీరు సాగునీరు ఏడాది పొడవునా నీటి కొరత లేకుండా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీనికి ప్రభుత్వం 1250 కోట్లు ఖర్చు పెట్టి తీగల వంతెన అనవసరమని అదే బ్రిడ్జి కం బ్యారేజీ కి ఇంత పెద్ద ఖర్చు కూడా అవసరం ఉండదు అన్నారు. కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డు ఆఫీసును కృష్ణ పరివాహక ప్రాంతాలైన కర్నూలు, నంద్యాలలో ఏర్పాటు చేయాలన్నారు. కానీ పాలకులు దీనిని విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తే సీమ రైతులకు ఎలాంటి ఉపయోగకరం ఉండదన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాయలసీమ రైతుల కోసం బ్రిడ్జికం బ్యారేజ్ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.దీనికోసం ఎంతటి పోరాట కన్నా సిద్ధమన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు చక్రపాణి,తిమ్మరాజు,వెంకటరమణ, ఏఐఎఫ్బి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : 20న నంద్యాలలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని నంద్యాల పార్లమెంట్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జె.లక్ష్మీనరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ కార్యదర్శి సిడి మేయప్పన్, తెలంగాణ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహయాదవ్ మాట్లాడుతూ డోన్ నియోజకవర్గం దోరపల్లి బ్రిడ్జి నందు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు 40 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బండి ఆత్మకూరుకు చెందిన బాలశౌరి అనే జర్నలిస్ట్ పై వైయస్ఆర్సీపీ నాయకులు దాడిచేసిన ఘటన చాలా దుర్మార్గమైన చర్య అని, వెంటనే జిల్లా ఎస్పీ, డిఎస్పీలు విచారణ చేపట్టి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎస్ఎండి ఫరూక్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కరాటే బాలకృష్ణ, నాయకులు ఆర్టిసి ప్రసాద్, పాల్ రాజ్, కృష్ణనందన, సలాం, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సుకన్య, శివారెడ్డి పాల్గొన్నారు.

భూ బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : పరిశ్రమ స్థాపన కోసం భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు స్థానికులకు రాంకో సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం సీపీఐ ఆధ్వర్యంలో భూభాదితులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ మండల నాయకులు బి సూర్యనారాయణ, జనసేన నాయకులు పెద్దయ్య ఆధ్వర్యంలో రాంకో భూ బాధిత రైతు కుటుంబాల యువకుల సమావేశాన్ని నిర్వహించారు. రాంకో పరిశ్రమ కోసం కొలిమి గుండ్ల, కలవటాల, నాయన పల్లి, పెట్నికోట, కనకాద్రి పల్లి, చింతలాయపల్లి, ఇటిక్యాల గ్రామాల పరిధిలో వేలాది ఎకరాల సాగుభూములను ఇచ్చామని భూ బాధిత కుటుంబాల యువకులు తెలిపారు. తమకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని లక్షలాది రూపాయలు విలువచేసే భూములను పరిశ్రమ కోసం ఇస్తే రాంకో మొండి వైఖరి అవలంబించడం సరికాదన్నారు. పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభించిన భూ బాధిత కుటుంబాల్లోని అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా మభ్యపెడుతున్నారన్నారు.తరాలుగా సాగు చేసుకుంటూ ఉపాధి పొందుతున్న భూములను పరిశ్రమకిచ్చి అనాథలుగా మారిపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు భూములు పోయి అటు యాజమాన్యం ఉపాధి కల్పించకపోవడంతో తమ బతుకులు అగమ్య గోచరంగా తయారయ్యాయన్నారు. యాజమాన్యం స్థానికేతర్లకు ఉద్యోగాలు ఉపాధి కల్పిస్తూ తమ పొట్టలు కొడుతున్నదని తెలిపారు.పరిశ్రమ ఏర్పడిన తమకు ఎలాంటి ఉపయోగం లేదని, ఉద్యోగాలన్నీ స్థానికేతర్లే యాజమాన్యం కల్పిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం 75% స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలని చట్టం చేసిన ఇక్కడ అమలు కావడం లేదన్నారు.పాలక ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకులు మౌనం విడి తమ గోడును పట్టించుకోవాలని తెలిపారు. ఇప్పటికైనా పరిశ్రమ యజమాన్యం స్పందించి స్థానికులకు భూభాదిత రైతు కుటుంబాలలోని అర్హులైన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లేదంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో మహేష్, యువరాజు ,ప్రతాప్ ,పవన్ కుమార్, లోకేష్, మదిలేటి, శివ, సన్నీ, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కిరువైపుల ముళ్లపొదలు

విశాలాంధ్ర - అవుకు : అవుకు నుండి బనగానపల్లెకు ప్రయాణం

చేయాలంటేనే ప్రయాణికులు హడ లెత్తిపోతున్నారు. రోడ్డుకి ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్లపొదలు రోడ్డుమీదికి రావడం తో ప్రయాణికులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించుకునే ముందుకు వెళ్లాలంటే ముళ్లపొదలవలన గాయాల పాలు అవుతున్నామని ప్రయాణికులు పేర్కొంటు న్నారు. ఆర్ అండ్ బి రోడ్డుగా ఉన్న బనగానపల్లి తాడిపత్రి రహదారిని 544డీ అనే పేరుతో జాతీయ రహదారిగా ఐదు సంవత్సరాల కిందట మార్చారు. జాతీయ రహదారిగా మార్చడంతో ఈ ప్రాంత ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. ఒకవైపుకు ఏపుగా పెరిగిన ముళ్లపొదలు, మరోవైపు రహదారి మధ్యలో ఏర్పడ్డ గుంతలతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. గుండ్ల సింగవరం, చెర్లోపల్లి, రామాపురం గ్రామాల వద్ద ఏర్పడ్డ గుంతల వలన ద్విచక్ర వాహనదారులు తరచు ప్రమాదాలకు గురవుతున్నారు.ఈరోడ్డుపై ఎంతో మంది ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రయాణిస్తు న్నప్పటికీ జాతీయ రహదారి అధికారులు ఈ రోడ్డు గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణం అని ప్రజలు విమర్శిస్తు న్నారు. ఈ విషయంపై మండల సర్వసభ సమావేశంలో కూడా అధికారుల దృష్టికి తీసుకు వచ్చినా కూడా ఫలితం ఏమాత్రం లేదని స్థానిక నాయకులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు రోడ్డుకు మరమ్మత్తులు చేసి ముళ్ళ పొదలను తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

పేదలకు సాయం చేయడమే నిజమైన సేవ

విశాలాంధ్ర-డోన్ : పేదలకు సాయం చేయడమే నిజమైన సేవ అని డోన్ ప్రభుత్వ ఆసుపత్రి గైనిక్ విభాగం హెచ్.ఓ.డి డాక్టర్ అనురాధ , డాక్టర్ సుంకన్న అన్నారు. మంగళవారం స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ అనురాధ డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం ఏర్పాటు చేయించి గర్భిణీ స్త్రీలకు, వైద్యం కోసం వచ్చిన పల్లె ప్రజలకు ఆహారాన్ని అందించి అందరి ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాచిన సొమ్ములో కొంత భాగం సేవా కార్యక్రమాలకు ఉపయోగించడంలో తృప్తి ఉంటుందన్నారు.అన్నదానం చేయించిన గైనిక్ వైద్యురాలు అనురాధకి స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి వంటి డాక్టర్ యము నా, ఫిజియో థెరఫీ డాక్టర్ అపర్ణ, స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, చంద్ర, రామాంజినేయులు, వసంత్, యోగ పాల్గొన్నారు.

సైకో పాలనను వ్యతిరేకించండి

విశాలాంధ్ర ఆత్మకూరు టౌన్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో యువత, సాంకేతికతను సద్వినియోగం చేసుకొని గెలుపు కోసం కృషి చెయ్యాలని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎం.ఎం.గార్డెన్‌లో నిర్వహించిన శ్రీశైలం నియోజకవర్గ స్థాయి తెలుగు దేశం పార్టీ రియల్ టైం స్టటజి (ఆర్.టి.ఎస్) శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన తెలుగుదేశం ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అదే విధంగా సైకో జగన్ ప్రభుత్వం చేవడుతున్న నిరంకుశ, నియంత పాలన పట్ల పడుతున్న ఇబ్బందులను వారికి క్షేత్ర స్థాయి లో వివరించాలని పిలుపునిచ్చారు. యువతను, సాంకేతికతను సద్వినియోగం చేసుకొని రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఇదేం ఖర్మ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబాన్ని కలుసుకోవాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులను కోరారు. ఓటర్ వెరిఫికేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, రానున్న ఎన్నికల్లో బుడ్డా రాజశేఖర రెడ్డి గెలుపుకు కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బన్నూరు రామ లింగారెడ్డి, అహమ్మద్ హుస్సేన్, వంగాల శివ రామిరెడ్డి, కలిముల్లా, మౌలీశ్వర్ రెడ్డి, బోర్వెల్ రజాక్, వేణు గోపాల్, శ్రీనివాస రెడ్డి, కలిలుల్లా, మల్లేశ్వర రెడ్డి, ఉల్లి మధు, శ్రీనివాస రెడ్డి, రాజా రెడ్డి, రమణ, శిక్షకులు పరమేశ్వర రెడ్డి, ముస్తఫా, అబ్దుల్లాపురం బాషా, రామూర్తి, నాఘూర్, మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పవర్ గ్రిడ్ ఏర్పాటుకు పరిశీలన

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని నందిపాడు గ్రామ పరిధిలో పవర్ గ్రిడ్ ఏర్పాటుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ మంగళవారం తెలిపారు. సర్వే నంబర్ 609లో 331 ఎకరాలలో పవర్ గ్రీడ్ ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని తెలిపారు. ఇప్పటికే మండలంలోని ఆయా గ్రామాల పరిధిలో గాలి మరల ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కూడా ప్రతిపాదనలు జరుగుతున్నాయి. ఎత్తైన కొండలతో పాటు విస్తారమైన ప్రభుత్వ భూములు ఉండడంతో విద్యుత్ ఉత్పత్తికి కొలిమిగుండ్ల మండలం హబ్బుగా మారుతున్నదని దింతో పవర్ గ్రిడ్ ఏర్పాటుకు ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది.

టీడీపీ అధినేతతో మాజీ ఎమ్మెల్యే ముఖాముఖీ

విశాలాంధ్ర - నంద్యాల : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి

చంద్రబాబు నాయుడుతో నంద్యాల టిడిపి ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. తాడేపల్లిలోని చంద్రబాబు నివాసం లో జరిగిన ఈ భేటీలో నంద్యాల రాజకీయంపై వీరిరువురు చర్చించారు. ప్రభుత్వ వ్యతిరేకత ప్రజల్లోకి తీసుకువెళుతూ తెలుగుదేశం కార్యకర్తలకు అండగా ఉండాలని,అందరినీ కలుపుకుపోయి గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఈ సందర్భంగా చంద్రబాబు భూమాకు సూచించారు.

ప్రజలకు భూ సమస్యలు తొలిగే డ్రోన్ ప్రక్రియ పూర్తి

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్రవ్యాప్తంగా 100 సంవత్సరాల తర్వాత పట్టణ ప్రాంతాలలో స్థిరాస్తుల సర్వేలో భాగంగా నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు భూ సమస్యలు తొలిగేవిధంగా డ్రోన్ ఫ్లై ప్రక్రియ పూర్తి కావడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ కిషోర్ అన్నారు. మంగళవారం స్థిరాస్తుల సర్వేలో భాగంగా డ్రోన్ ఫ్లై ప్రక్రియను టౌన్ ప్లానింగ్ అధికారి బాల మద్దయ్య ఆధ్వర్యంలో ఏరోడైన్ ఇండియా వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూఢిల్లీ ఏజెన్సీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం ద్వారా ప్రజలకు భూ సమస్యలు తొలిగేవిధంగా కొత్త భూ రికార్డులు తయారుచేసి వారికి ఎవరు సవాలు చేయలేని శాశ్వత భూ హక్కు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ శివుడు నాయక్, వార్డు ప్లానింగ్ సెక్రటరీలు ప్రవీణ్, హుస్సేన్, నరేష్, శ్రీనాథ్, రమేష్, సుదర్శన్, కిరణ్ మై, జ్ఞానేశ్వరి, శ్రావణి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది కాజా భాష, పుల్లయ్య పాల్గొన్నారు.

నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలి

విశాలాంధ్ర-డోన్ : నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని నంద్యాల జిల్లా యమ్అండ్ ఈ అధికారి భాస్కర్ నాయుడు అన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద డోన్

మండల పరిషత్ కార్యాలయంలో ఏపీ డి,ఎంపిడిఓ శ్రీనివాసులుతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామ పంచాయతీలకి కేటాయించిన లక్ష్యం మేరకు కూలీల సంఖ్య పెంచుటకు కూలీల వద్దకు వెళ్లి అవగాహన కల్పించాలని కోరారు.3 రోజుల లోపు లక్ష్యం పూర్తి చేయనీయడల కలెక్టర్ తో నిర్వహించే సమీక్ష సమావేశంలో హాజరై సంబంధిత ఉపాధి హామీ పథక సిబ్బంది వివరణ ఇచ్చుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. డోన్ ఎపిడి శ్రీవిద్య,ఏపీఓ మోదీన్ భాషా, క్లస్టర్ టిఏ రామ్మోహన్,టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అహోబిలేశుని సన్నిధిలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అహోబిల లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవ పల్లకి సోమవారం రాత్రి అహోబిలం నుంచి బాచేపల్లి గ్రామానికి చేరుకుంది.బాచేపల్లి గ్రామస్తులు ఉత్సవ పల్లకికి ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం స్థానిక ఎంపి టిసి కసెట్టి నాగేశ్వర రావు ఆహ్వాన మేరకు శాసనసభ్యులు గంగుల నాని బాచేపల్లి గ్రామానికి వెళ్లారు. ఆయనకు బాచేపల్లి గ్రామసల్తులు, గంగుల అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తున్న అహోబిలం ఉత్సవ పల్లకికి శాసన సభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఆళ్లగడ్డలో గడపగడప కారక్రమం

ఆళ్లగడ్డ మున్సిపాలిటీ ఐదవ సచివాలయం పరిధిలోని పాతూరు వీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రరెడ్డి పాల్గొననున్నారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి.

డెంగీ కేసు నమోదు

విశాలాంధ్ర-పాణ్యం : మండల కేంద్రంలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో జిల్లా సహాయ మలేరియా అధికారి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటి పరిసరా లలను పారిశుద్ధ్య కార్మికులచే దోమల మందు పిచికారి చేయించి ప్రజలకు డెంగు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి దోమల ద్వారా ఎలా వ్యాపిస్తుందో వాటి నివారణ చర్యల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. దోమలు వృద్ధి చెందకుండా దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేయించడం జరిగింది. ప్రజలందరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఇంటి ముందు మురుగు నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు వృద్ధి చెంది అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శి బండి రవి,ఏఎన్ఎం నిర్మల,ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 18, జనవరి 2023

స్మశాన వాటిక కబ్జాపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-బనగానపల్లి : బనగానపల్లె పట్టణంలోని భానుముక్కల గ్రామంలోని మంగళారం పేటలో ముస్లిం ల స్మశానాలు ధ్వంసం చేసిన వారిని వెంటనే శిక్షించాలని బనగానపల్లి సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో టిడిపి నాయకులు కబ్జా చేశారని ప్రస్తుత వైసిపి నాయకులు అప్పటి టిడిపి ప్రభుత్వం పై విమర్శలు చేశారని ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో అదే స్థలంలో వైసీపీ కార్యకర్తలు ఫ్యాట్లు వేయడం జరుగుతుందని విమర్శిం చారు. ముస్లింల స్మశాన వాటికపై అప్రూవల్ ఇచ్చిన పంచాయతీ అధికారు లను సూటిగా ప్రశ్నించడం జరిగింది . బనగానపల్లె 70 సర్వే నెంబర్, భాను ముక్కల 152 1501 153 ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ఫ్లాట్లు వేస్తున్న ఎమ్మార్వో మండల ఆఫీసర్లు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. సిపిఐ సీనియర్ నాయకులు సంజీవు లు, గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ్ రాముడు, ఏఐటియుసి కార్యదర్శి బాలకృష్ణ, హెూటల్ రాముడు, ఖాదర్, సుబ్బయ్య పాల్గొన్నారు

జగనన్న కాలనీ పేరు గొప్ప ఊరు దిబ్బ

సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లకు పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందంగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న తెలిపారు. అనంతరం ఎమ్మిగనూరు పట్టణంలో జగనన్న కాలనీలో నిర్మిస్తున్నా ఇళ్లను పరిశీలించి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలన నాలుగు సంవత్సరాల గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎమ్మిగనూరు పట్టణంలో కనీసం పట్టుమని పది ఇండ్లు కూడా పూర్తి కాలేదని వారు తెలిపారు. ప్రభుత్వం మొదట స్థలం ఇచ్చి ప్రభుత్వమే ఇళ్లను లబ్ధిదారులకు నిర్మించి ఇస్తుందని చెప్పి,తరువాత లబ్ధిదారులకు మీరే కట్టుకోండి ప్రభుత్వం తరుపున 1,80,000 ఇస్తుందని చెప్పడం చాలా దుర్మార్గమని, పైగా కట్టుకోవడానికి లబ్ధిదారులు ముందు రాకపోతే మీ స్థలాలను రద్దు చేస్తామని ప్రభుత్వం నియమించుకున్న వాలంటరీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులను భయ ప్రాంతాలకు గురి చేయడం జరుగుతుందని, కేవలం ప్రభుత్వం హోర్భాటాలకు పరిమితమయ్యే హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం జరుగుతుందని, కాబట్టి ప్రభుత్వం ఇచ్చే 1,80,000కు లబ్ధిదారుడు ఏ పద్ధతిలో ఇళ్లను నిర్మించుకుంటారని ప్రభుత్వం తక్షణమే జగనన్న ఇళ్లకు 5,00,000 పెంచాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఇంటికి ఐదు లక్షల రూపాయలు పెంచేంతవరకు సిపిఐ ఆధ్వర్యంలో భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేసి ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిలు

బాలరాజు, సమీవుల్లా, సిపిఐ మండల కార్యదర్శి బిటి చిన్నన్న, పార్టీ ప్రజాసంఘాల నాయకులు సత్తన్న,బజారి, మల్లికార్జున గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నుంచి డి.భాగ్యలక్ష్మి తొలగింపు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : సిపిఐ ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘంలో బాధ్యత నిర్వహిస్తున్న భాగ్యలక్ష్మిను తొలగించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు పీ.పంపన్నగౌడ్, భాస్కర్ యాదవ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న, ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చినందుకు జిల్లా పార్టీ స్పందించి సభ్యత్వంతో పాటు సిపిఐ, మహిళా సంఘం నుండి తొలగించడం జరిగిందని, డి.భాగ్యలక్ష్మికు సిపిఐ ప్రజా సంఘాలకు ఎటువంటి సంబంధం లేదన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - హెూళగుంద : విశాలాంధ్ర 2023వ నూతన క్యాలెండర్ను

మంగళవారం ఆలూరు నియోజకవర్గం టిడిపి మాజీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ కుమారుడు యువ టీడీపీ నాయకుడు బి.గిరిమల్లేష్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు బి.గిరిమల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక 72 ఏళ్ల నుండి ప్రజల పక్షాన నిలబడిందని కొనియా డారు.పేదల పక్షపాతిగా ఎందరికో న్యాయం కల్పించిందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా పోరాడుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు డిసి బజ్జన్న,షేక్షావలి,బిఎంబివిజి ఫ్యాక్టరీ సిబ్బంది,రజక సంఘం నాయకుడు మంగయ్య, పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు

విశాలాంధ్ర - హెూళగుంద : మండలంలోని ఎల్లార్తి ఎస్సీ కాలనీలో సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో కొత్త మంచినీటి పైప్ లైన్ ఏర్పాట్లు చేసినట్లు వైకాపా నాయకుడు ఎస్కే గిరి మంగళవారం తెలిపారు .ప్రజలు దళితులు మంచినీటిని ఎదుర్కొనే వారనిమంచి నీటి సమస్యలను తీర్చాలంటూ సర్పంచ్‌కు వినతి పత్రం ఇచ్చారని స్పందించిన సర్పంచ్ కురువ చాముండేశ్వరి వైకాపా యువ నాయకులు ఎస్కే గిరి, ధరగప్పలు,ప్రొక్లైన్ ద్వారా పైప్ లైన్లను తవ్వారు. ఈ సందర్భంగా వైకాపా నాయకుడు ఎస్కేగిరి మాట్లాడుతూ మంత్రి గుమ్మనూరు జయరాం వారి సోదరుల సహకారంతో గ్రామాభివృద్ధి చేపడుతున్నామని అన్నారు .నీటితోట్లు నిర్మించడానికి జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు మంజు తిప్పనలు పాల్గొన్నారు.

గాలిమరల పరిశ్రమలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-హెూళగుంద : మండలంలోని వందవాగాలిలో మంగళవారం గాలి మరల పరిశ్రమ కోసం ప్రయోగాత్మకంగా టవర్ల ఏర్పాట్లను ఏర్పాటు చేసినట్లు సూపర్వైజర్ శివానంద గౌడపాటి తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన టవర్ వల్ల వాతావరణం గాలి ఇతర అంశాలను పరిశీలించి గాలి మరల పరిశ్రమల కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రయోగాత్మ కంగా ఏర్పాటు చేసిన టవర్ వల్ల అన్ని అంశాలను పరిశీలించడం జరుగు తుందని వాతావరణం గాలి అనుకూలంగా ఉంటే గాలి మరల ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. గాలి మరల పరిశ్రమ ఏర్పాటు వల్ల యువకులకు ఉద్యోగ ఉపాధితో పాటు భూముల అభివృద్ధి భూములకు మంచి డిమాండ్ పెరుగుతుందన్నారు. గాలి మర లు ఎక్కడ ఉంటాయో అక్కడ సమృద్ధిగా వర్షాలు ఎక్కువ కురుస్తుందని అన్నారు. గాలిమరల వల్ల వర్షాలను నియంత్రించి అధికంగా కురిసే శక్తి గాలిమర్లకు ఉంటుందన్నారు .జి కంపెనీ ద్వారా నిర్మించే టవర్ దాదాపు 450 అడుగుల ఎత్తులో కొత్త టవర్ ను నిర్మించారు .గాలి మరల పరిశ్రమ ఏర్పాటు అయితే విద్యుత్ ఉత్పత్తి ఉద్యోగ ఉపాధి మండల అభివృద్ధి శరవేగంగా జరగనుందన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టు సాధించుకుందాం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోతుల నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించి పట్టు సాధించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మంగళవారం ఎన్జీవోస్ క్లబ్ సమావేశ హాల్లో ఎస్టీయు రాష్ట్ర నాయకుడు నాగరాజు అధ్యక్షతన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య సూచించారు. గిడ్డయ్య మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు, పట్టభద్రులు గెలుపు కోసం కృషి చేయాలని, అభ్యర్థులను గెలిపించుకావాలన్నారు. విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు సిపిఐ,సిపిఎం పార్టీల బలం నిరూ పించుకోవాల్సిన సమయం వచ్చిందని ప్రతి ఒక్కరు గెలుపు కోసం నడుం బిగించాలన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, సిపిఐ పట్టణ మండల కార్య దర్శిలో సుదర్శన్, బసాపురం గోపాల్, సిపిఎం పట్టణ మండల కార్యదర్శి లో లక్ష్మన్న, రామాంజనేయులు, తిప్పన్నా, యుటీఎఫ్ నాయకుడు కృష్ణ మూర్తి, ఏఐఎస్ఎఫ్ నాయకుడు సాబీర్ భాష, ఎస్ఎఫ్ఐ శీను పాల్గొన్నారు.

.విజేతలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలోని 8వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆధీనంలో సంక్రాంతి సందర్బంగా సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈపోటీ లలో గెలుపొందిన శిరీష ప్రథమ బహుమతి, సువర్ణ ద్వితీయ బహుమతి, వీరితోపాటు 4,5.బహు మతులు అందజేశారు. రేణుక, భవ్య, ఉమ, జానకి. మిగత 15 మంది పార్టిసిపేషన్ మెంబెర్స్ కి స్టీల్ వాటర్ బాటిల్స్ గిఫ్ట్‌గా ఇవ్వడం జరిగింది. కార్పొరేటర్ కురువ పరమేష్ అద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగార్జున, పెద్దయ్య, సాయిబాబా, జగదీష్, శంకర్, నాగరాజు,అంజి,సాయి, నాగరాజులు పాల్గొన్నారు.

సీపీఐ పోరుబాటను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర - కర్నూలు : సీపీఐ పోరుబాట వాల్‌పోస్టర్లను మంగళవారం స్థానిక సిఆర్ భవన్ నందు ఆవిష్కరించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ. ఐదు లక్షలకు పెంచాలని ,టిడ్కో ఇళ్లను లబ్ధిదారుల కు తక్షణమే స్వాధీనం చేయాలని ,జగనన్న కాలనీలో ఇస్తున్న ఇళ్ల స్థలాలను పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు కేటాయించాలని డిమాండ్లతో 17వ తేదీ నుండి ఫిబ్రవరి 22 వరకు దశల వారి ఆందోళనలు భాగంగా సిపిఐ పోరుబాట కార్యక్రమం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కే జగన్నాథం నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం పేదల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని వారు విమర్శించారు .గత ప్రభుత్వ హయాంలో

పేద ప్రజల నుండి డిపాజిట్లు సేకరించి టిడ్కో గృహాలు నిర్మిస్తే వాటికి తాగుతుంటే సౌకర్యం విద్యుత్ సౌకర్యం కల్పించి లబ్ధిదారులకు అందించడంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం మూడు సంవత్సరాలు గడుస్తా ఉన్న వాటి గురించి పట్టించుకోక పోవడం సోచనీయమన్నారు. వైసీపీ ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా ఇల్లు లేని పేదవారికి వారే స్వయంగా ఇల్లు నిర్మించి ఇస్తామని మాయ మాటలు చెప్పి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం సెంటు స్థలమిచ్చి లక్ష ఇరవై వేల రూపాయలు ఇస్తాం మీరే నిర్మించుకోండి అంటూ చేతులు దులుపుకోవడం దుర్మార్గమన్నారు. ఈనెల 17నుండి 30వ తేదీ వరకు సంతకాల సేకరణ ,30వ తేదీన రౌండ్‌టేబుల్ సమావేశాలు, ఫిబ్రవరి 6న కలెక్టర్ కార్యా లయాల వద్ద ధర్నాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఫిబ్రవరి 22న వేలాదిమంది ప్రజలతో విజయ వాడలో మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం, నగర సహాయ కార్యదర్శి మహేష్, శ్రీనివాసరావు,ఏఐటీయూసీ నగర కార్యదర్శి రామాంజ నేయులు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు,నగర కార్యదర్శి బీసన్న, ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, సిపిఐనగర నాయకులు గణేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణానికి లబ్ధి పొందిన లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి ఆదుకో వాలని మంగళవారం స్థానిక ఏఐవైఎఫ్ కార్యాలయంలో సీపీఐ నాయకులు

గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి,సీపీఐ పట్టణ,మండల కార్యదర్శిలు సుదర్శన్, బసాపురం గోపాల్,జిల్లా సమితి సభ్యులు విజయకుమార్ మాట్లా డుతూ వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నికల ముందు మేనిఫెస్టో లో పెట్టిన నవరత్నాలలో భాగంగా ప్రతి లబ్ధిదారికి ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పడం గెలిచాక మాటా మంతీ చేసి రూ.లక్ష 80 వేలు ఇవ్వడం ఏ మూలకు సరిపోవని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని జగనన్న కాలనీలో ప్రతి లబ్ధిదారులకి ఇంటి నిర్మాణానికి రూ,,5 లక్షల తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. జగనన్న కాలనీలో అవసరమైన మేరకు మౌలిక సదుపాయాలు కల్పించలేదని పేర్కొన్నారు. ఇప్పటిదాకా లబ్ధిదారులకు టిట్కో గృహాలు స్వాధీన పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని చాటుకుందని ఎద్దేవా చేశారు. తక్షణమే టిట్కో గృహాలను లబ్ధిదారులకు అందజేసి అవసరమైన మేరకు సదుపాయాలు కల్పించాలని కోరారు. ఓబి నాగరాజు, ప్రకాష్,భీమేష్, సీపీఐ శాఖ కార్యదర్శి శ్రీనివాసులు, రమేష్,కుమార్‌నాయకులు లింగప్ప పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని,కల్లూరు మండలం, చిన్నటేకూరు గ్రామంలో పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యల కోసమే నిరంతరం కృషి చేస్తానని పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో సీఎం జగన్ చేస్తున్న జనరంజక పాలన,అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కల్లూరు మండల జడ్పీటీసీ ఆల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ శారద, స్థానిక గ్రామ సర్పంచ్ లక్ష్మన్న,ఎంపీటీసీ సోమన్న,కర్నూలు కెడిసిసి బ్యాం క్ డైరెక్టర్ కల్లా వెంకట రమణారెడ్డి,కార్పొరేటర్లు...దండు లక్ష్మీకాంత్ రెడ్డి,కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర రెడ్డి,సల్కాపురం సర్పంచ్ మద్దిలేటి, పెద్దపాడు మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,వైఎస్సార్ సీపీ నాయకులు...పెద్ద టేకురు హను మంతు రెడ్డి,సత్యం రెడ్డి,ఉలిందకొండ రమణారెడ్డి, గ్రామంలోని వైఎస్సార్ సీపీ నాయకులు..పెద్ద ఈశ్వరయ్య,నారాయణ, ఉప సర్పంచ్ శ్రీరాములు, శేఖర్, వెంకటేశ్వరమ్మ,మురళి,బోయ వెంకటేశ్వర్లు,శ్రీరాములు, వెంకటేశ్వర్లు, తహశీ ల్దార్ రమేష్ బాబు,ఎంపీడీఓ రమణమూర్తి,నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు,కార్యకర్తలు,సచివాలయసిబ్బంది,సంబందితఅధికారులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండలంలోని కరివేముల గ్రామ శివారులో

అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం ను స్వాధీనం చేసుకు న్నట్లు ఎస్సై భూపా లుడు మంగళ వారం విలేకరులకు తెలిపారు. కోడుమూరు గ్రామానికి చెందిన మహేంద్ర, పక్కిర్ హుసేన్ భాష ఇద్దరు ఏపీ 21% 1949 కారులో కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తున్నారని సమాచారం తెలుసుకొని తమ సిబ్బందితో కలిసి కరివేముల గ్రామ శివారులో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి దగ్గర నుండి 25 బాక్సుల ఉన్న 2400 మద్యం బాటిళ్లను స్వాధీనపరచుకున్నట్లు తెలియజేశారు. అక్రమ మద్యం రవాణాలో పట్టుబడిన కారును సీజ్ చేయడంతో పాటు ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం గ పత్తికొండ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచయమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు చిన్నయ్య, దస్తగిరి, వెంకట రవి, ఈశ్వర్, శ్రీరాములు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పని చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు వాలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎంపీడీవో గీతావాణి సూచించారు. మంగళవారం మండలం లోని సాంబగల్ చిన్న పెండేకల్ గ్రామాల్లో ఆమె పర్యటించారు. ప్రభుత్వ భవనాలను నాణ్యతతో నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు. సచివాలయాలలో రికార్డ్సను తనిఖీ చేసి పలు సూచనలలో తెలియజేశారు. సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో సమావేశాన్ని నిర్వహించారు. పంచా యతీ కార్యదర్శిమల్లికార్జునసచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

రైతు భరోసా అందడం లేదు

విశాలాంధ్ర-హెూళగుంద : మండలంలోని హెబ్బటంలో తమకు రైతు భరోసా పంట నష్టం పీఎం కిసాన్ యోజన ఇన్సూరెన్స్ సబ్సిడీ డబ్బులు అందడం లేదంటూ మంగళవారం జరిగిన స్పందన కార్యక్రమంలో రైతులు సంధ్యా శ్రీలత ఫణీంద్ర ఫిర్యాదు చేశారు. రైతు భరోసాకు సంబం ధించిన కాగితాలను సమర్పిస్తామని వెంటనే తమకు రైతు భరోసా పథకం అందేలా చర్యలు తీసుకోవాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ పవన్ కు విన్న వించుకున్నారు. రైతు సమస్యలను తీర్చాలని దూర ప్రాంతాల నుండి వచ్చామని ఉన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ పవన్ సమాధానమిస్తూ రేషన్ కార్డు ఉంటేనే రైతు భరోసా పథకం వర్తిస్తుందని లేకపోతే రాదని అన్నా రు. పంట ఇన్సూరెన్స్ డబ్బులు పంట నష్టపరిహారం అందించడానికి చర్య లు తీసుకుంటామని రైతులు సరైన పొలం కాగితాలను సమర్పించాల్సి ఉంటుందని రైతులకు నచ్చ చెప్పారు. సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఎర్రిస్వామి, సర్వేయర్ ప్రియాంక,మహిళా పోలీసు సుకన్య, పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా ఎస్టీ కమిషన్

విశాలాంధ్ర - ఆత్మకూరు : అట్టడుగున ఉన్న గిరిజనులకు వారి సంక్షేమ అభివృద్ధికి ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ భరోసా ఇచ్చారు. మంగళవారం ఎస్టీ కమిషన్ సభ్యులు పర్య టనలో భాగంగా రెండో రోజు ఆత్మకూరు మండలం కొట్టాల చెరువు గ్రామాన్ని కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ సందర్శించారు. కరివేనా రవీంద్రనాయక్, శివనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన హాజర య్యారు, కమిషన్‌తో పాటు జీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్ పాల్గొన్నారు. చెంచు మహిళలు తమ సంస్కృతి సంప్రదాయాలతో నృత్యం చేస్తూ గ్రామస్తులు పూలమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ గ్రామస్తులతో కలిసి ముఖాముఖి కార్యక్ర మాన్ని నిర్వహించారు. చెరువులో చేపల పెంపకంపై అధికారులు అడ్డుపడుతు న్నారని ఎటువంటి లైసెన్స్ ఇవ్వకుండా, వారి జీవనోపాధికి అడ్డుకట్టవేస్తూ ఎటువంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని ముఖాముఖిలో ఎస్టి కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. పునర్విభజన కింద ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పొలాలు, ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లు చూపించారని, ఆ పొలాలు ఇప్పుడు అన్యాక్రా ంతం అయ్యాయని లబ్ధిదారులు కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. రేషన్ కార్డ్, ఆధార్ కేంద్రాన్ని గ్రామంలోని సెంటరును ఏర్పాటు చేసుకొని చెంచులకు అందుబాటు లోకి ఉండేలా చూడాలని, కన్యాక్రాంతం అయిన పొలాలు లబ్ధిదారులకు అతి త్వరలోనే మంజూరు చేసి ఇవ్వాలని ఆర్డిఓకు ఎస్టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ ఆదేశాలు జారీ చేశారు. రీ సర్వే చేసి స్మశాన వాటికకు రెండు

ఎకరాలు స్థలం కేటాయించాలని, ప్రతి ఒక్క చెంచు కుటుంబానికి స్థలం వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని కోరారు. గైరాజరైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో దాసు, నంద్యాల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి హుస్సేనయ్య, ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్ కేజీ నాయక్, ఎండిఓ, ఐసిడిఎస్ అధికారులు, ఎస్ఐ హుస్సేన్ భాష, డిప్యూటీ తహశీల్దార్, సచివాలయ సిబ్బంది, జీవీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాలునాయక్, వెలుగోడు వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, జీవీఎస్ రాష్ట్ర గౌరవ సలహాదారుడు శంకర్ నాయక్, మల్లేష్ నాయక్, సర్పంచ్ శివ నాయక్, శ్రీశైలం ఇన్చార్జి రాము నాయక్, నాగేష్ నాయక్, శివ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీఐ బోర్డులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐ బోర్డులు ఏర్పాటు చేయాలని మంగళవారం సీసీఆర్ ఆధ్వర్యంలో పెద్దకడబూరు లోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. సీసీఆర్ కమిటీ సభ్యులు హను మంతు, బొగ్గుల తిక్కన్న, దేవరాజు, గురుమూర్తి, శివకృష్ణ, యాదవ్, తాయన్నలు మాట్లాడుతూ భారత ప్రభు త్వం ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం - 2005 ప్రకారం ప్రతీ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా సమాచారార్థం ఆర్టీఐ బోర్డులు ఏర్పాటు చేయాల న్నారు. తద్వారా అలసత్వం లేని, అవినీతి లేని సమాజం నిర్మించబడటానికి అవకాశం ఉంటుందని తెలిపారు. పెద్దకడబూరులోని తాహశీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, పోలీసు స్టేషన్, తదితర కార్యాలయాల్లో తప్పనిసరిగా ఆర్టీఐ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.

సమరయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : ప్రత్యేక హెూదా, విభజన హామీల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా సమరయాత్రను జయప్రదం చేయండని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు పిలుపునిచ్చారు. ఈ నెల 22న నంద్యాలలో ప్రత్యేక హెూదా, విభజన హామీల సమర యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని నంద్యాల వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నంద్యాల సిపిఐ కార్యాలయంలో జరిగిన వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా,విభజన హామీలను అమలు చేయడంలో, రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు..ఈనెల 20నుండి ఫిబ్రవరి 4వ వరకు హిందూపురం నుండి ఇచ్చాపురం వరకు వాపక్ష యువజన, విద్యార్థి సంఘాల ప్రత్యేకహెూదా సాధన సమితి ఆధ్వర్యంలో జరగబోయేటువంటి సమరయాత్ర (బస్ యాత్ర) ఈనెల 21వ తేదీన నంద్యాల జిల్లాలో ప్రవేశించి డోన్లో బహిరంగ సభ ముగించుకొని, అనంతరం కర్నూల్ లో మీటింగ్ ముగించుకొని 22వ తేదీ నంద్యాలలో జరగబోయే ప్రత్యేక హెూదా, విభజన హామీల సాధన బస్సు యాత్ర జయప్రదం కోసం నంద్యాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు కృషి చేసి జయప్రదం వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, ధనుంజయుడు, పీడీఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రఫీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్, పీడీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎర్రిస్వామి, ప్రతాప్, మహానంది, ఉదయ్, అజీస్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో రైతే రాజు

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : రాష్ట్రంలో నవరత్నాలను ప్రవేశపెట్టి ప్రతి గడపకు సంక్షేమ ఫలా లను అంది స్తున్న ఘనత సీఎం జగన్మో హన్ రెడ్డి కె దక్కిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు.

మంగళవారం మండ లంలోని మాచాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ అమరావతి లక్ష్మీదేవి, నిజాల్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ముందుగా మంత్రి జ్వరం గుమ్మనూరు జయరాం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి సచివాల సిబ్బందితో మాట్లాడారు సచివాలయ ఉద్యోగస్తులు ప్రజలకు అందు బాటులో ఉండి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వారికి చేరవేయాలని సూచించారు. గడప గడప కార్యక్రమంలో మంత్రి జయరాం మాట్లా డుతూ గ్రామంలోత్రాగునీటి సమస్య పరిష్కారం కోసం పైప్లైన్ వేసేందుకు 20 లక్షలతో పాటు అదనంగా నిధులు న కేటాయించ డంతో పాటు సంబంధిత అధికారులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశిం చారు. మాచాపురం గ్రామానికి సంక్షేమ ఫలాల ద్వారా 12 కోట్ల రూపాయలు ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసు లు, జడ్పీటీసీ రామకృష్ణ(కిట్టు), ఎంపీపీ లక్ష్మీదేవి భర్త లముంబా,ఎంపీడీఓ గౌరిదేవి, తాసిల్దార్ సుదర్శనం, గ్రామ సర్పంచ్ అమరావతి లక్ష్మీదేవి, తెర్నేకల్ గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్, వైసీపీ నాయకులు నీజాల్ రెడ్డి, ప్రేమనాథ్ రెడ్డి,మోహన్ రెడ్డి, నారాయణ రెడ్డి, దివాకర్ నాయుడు,మదన్ మోహన్ రెడ్డి,హనుమంతురెడ్డి, ప్రభాకర్ నాయుడు, మీనిగా కృష్ణ, రామచంద్ర, లక్ష్మణ స్వామి, ఎల్కే శ్రీనివాసులు, చంద్రన్న, ప్రతాప్ పాల్గొన్నారు.

పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని గంగమ్మ దేవాలయంలో టీడీపీ ముఖ్య నాయకుడు సుర రాజా, సూర రామ బ్రదర్స్ మంగళవారం నిర్వహించిన గంగమ్మ పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భర్త భార్గవ్ రామ్ పాల్గొన్నారు. మాజీమంత్రి శిరివెళ్ల కు వచ్చిన సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ కాటమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మరియు మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప, ఆధ్వర్యంలో భూమా అభిమానులు, టీడీపీ, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఘన స్వాగతం పలికారు. శిరివెళ్ల గ్రామంలో గంగమ్మ దేవాలయం వద్దకు సుమారు 1000 మంది టిడిపి, భూమ అభిమానులు, కార్యకర్తలు హాజరైనట్లు నాయకులు అంచనా వేశారు.

తెలుగు గంగ ఆయకట్టుకు నీరు విడుదల చేయండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గంలోని రైతన్నల సమస్యల పరిష్కారం కోసం శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి రైతుబిడ్డగా అహర్నిశలు కృషి చేస్తున్నారు. మంగళవారం నంద్యాల తెలుగు గంగ ఈఈ వెంకటరమణను ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల కలిసి ఆయనతో సమావేశం అయ్యారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 13వ బ్లాక్ నుండి 37వ బ్లాక్ వరకు సమృద్ధిగా నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే గంగుల ఈఈ ని కోరారు. ఈ నీళ్లు విడుదల చేయడం వల్ల ఆళ్లగడ్డ, రుద్రవరం, సిరివెళ్ల, చాగలమర్రి రైతులకు ఆయకట్టుకు నీరు అందుతుందని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది. ఇందుకు స్పందించిన ఈఈ వెంకటరమణ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాగా ఎమ్మెల్యే చొరవతో తెలుగు గంగ రైతులకు సాగునీటి సమస్య తీరనున్నది. ఈ సమావేశంలో ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి ఉన్నారు.